TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 19 సోమవారం అక్టోబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 160 తెలుగువారి పత్రిక..... మీ కోసం

భారత్‌పై 100 శాతం సుంకాలు నిలిపివేసిన ట్రంప్

అక్టోబర్-18 తెలంగాణ మంజీరా

రష్యా నుంచి చమురు, గ్యాస్‌ను కొనుగోలు చేసే భారత్ సహా ఇతర దేశాలపై 100 శాతం సుంకాలను విధించేందుకు వీలు కల్పించే చట్టాలను తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శుక్రవారం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. అమెరికా ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన యూఎస్ కాంగ్రెస్‌కు తెలిపారు. సుంకాలు విధించే ఈ బిల్లుకు సెప్టెంబర్ 18న ట్రంప్ ఆమోదం తెలిపి, సంతకం చేసినప్పటికీ సుంకాలు స్వయంచాలకంగా అమలులోకి రాలేదు. ఈ చట్టం అమలుకు ముందు 12 నెలల కాలంలో రష్యా నుంచి అత్యధిక మొత్తంలో ముడిచమురు, న్యాచురల్ గ్యాస్‌ను దిగుమతి చేసుకునే ఐదు దేశాలు చట్టం అమలులోకి వచ్చిన 30 రోజుల తర్వాత కూడా వాటిని దిగుమతి చేసుకుంటే 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రతిపాదించారు.రష్యా నుంచి చమురు, గ్యాస్‌ను కొనుగోలు చేసే భారత్ సహా ఇతర దేశాలపై 100 శాతం సుంకాలను విధించేందుకు వీలు కల్పించే చట్టాలను తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శుక్రవారం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు.

మిగతా 2 లో

తీవ్ర ఉద్రిక్తంగా ఫ్రాన్స్ నిరసనలు..

143 ఏళ్ల నాటి చారిత్రక భవనానికి నిప్పు..!

అక్టోబర్-18 తెలంగాణ మంజీరా

లో పెరుగుతున్న జీవన వ్యయానికి వ్యతిరేకంగా నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆ నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. ఆందోళనల్లో భాగంగా నిరసనకారులు 143 ఏళ్ల నాటి చారిత్రక లిమోజెస్ టౌన్‌హాల్ భవనానికి నిప్పుపెట్టారు. ఈ ఘటనలో భవనం చాలావరకు ధ్వంసమైంది.

మిగతా 2లో...

సీఎం రేవంత్‌కు బండ్ల గణేశ్ విజ్ఞప్తి

- పౌల్ట్రీ రైతులను ఆదుకోవాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి బండ్ల గణేశ్ విజ్ఞప్తి
- అక్రమ నిల్వలతో దాణా ధరలు విపరీతంగా పెంచుతున్నారని ఆరోపణ
- మొక్కజొన్న, సోయాబీన్ వంటి ముడిసరుకులను గోదాముల్లో దాస్తున్నారని ఆరోపణ

మిగతా 2 లో

హైదరాబాద్‌లో బతుకమ్మ వేడుకలు..

పాల్గొన్న సీతక్క

అక్టోబర్-18 తెలంగాణ మంజీరా

రాష్ట్ర సచివాలయం సమీపంలో అమరజ్యోతి ప్రాంగణం వద్ద బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఆమె ఆధ్వర్యంలో ఇతర మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క పూలను అందంగా పేర్చి.. బతుకమ్మను సిద్ధం చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మమేకమైన జీవనశైలికి ప్రతీకగా నిలిచే ఈ బతుకమ్మ పండుగను వారంతా సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు.స్థానిక ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కును వైసీపీ కోల్పోయిందఏపీలో రాబోయే 3 గంటల్లో పిడుగులతో కూడిన వర్షాలు..

మిగతా 2 లో

జర్మనీలో ఉద్యోగాల పేరుతో మోసం.. రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్

అక్టోబర్-18 తెలంగాణ మంజీరా

జర్మనీలో ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ చూపిస్తూ నిరుద్యోగ యువతను దోచుకునే వ్యవస్థగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టామ్‌కామ్‌ను మార్చేశారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. సుమారు 15 జిల్లాలకు చెందిన 70 నుంచి 75 మంది యువత నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.4.10 లక్షలు వసూలు చేశారని, పరీక్షలు, బీమా, వీసా ఖర్చులు కలిపితే ఈ మొత్తం సుమారు రూ.4.5 లక్షలకు చేరుతుందని పేర్కొన్నారు. ఇది జరిగి రెండేళ్లకు పైగా గడిచినా.. ఎంపికైన 24 మంది అభ్యర్థుల్లో ఒక్కరు కూడా తమకు ఇంటర్వ్యూ నిర్వహించిన జర్మనీ కంపెనీ ప్రతినిధుల పేర్లను చెప్పలేకపోయారని అన్నారు

మిగతా 2 లో

నిరుద్యోగులకు గుడ్‌న్యూస్.. ఆ పోస్టులభర్తీకి రేవంత్

సర్కార్ గ్రీన్‌సిగ్నల్

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.
రాష్ట్రంలో 429 అసిస్టెంట్ ప్రొఫెసర్
పోస్టుల భర్తీకి సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ అనుమతి ఇచ్చింది.
తొలి విడతలో ప్రత్యక్ష నియామకాలకు
కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.
రాష్ట్రంలో 429 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి
సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ అనుమతి

అక్టోబర్-18 తెలంగాణ మంజీరా

తొలి విడతలో ప్రత్యక్ష నియామకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉస్మానియా యూనివర్సిటీలో అత్యధికంగా 252 పోస్టులను భర్తీచేయనుంది.స్థానిక ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కును వైసీపీ కోల్పోయిందఏపీలో రాబోయే 3 గంటల్లో పిడుగులతో కూడిన వర్షాలు.. పలు జిల్లాలకశ్మీర్‌లో పురాతన శివలింగం పునరుద్ధరణ.. పోటెత్తుతున్న భక్తులమాజీ డీజీపీ భార్య తనూజ హత్య కేసులో కీలక పురోగతి.. పోలీసుల అదప్రార్థన చేస్తున్న ఫాదర్ అంతలోనే.. వీడియో వైరల్‌న్యూజిలాండ్ సిరీస్.వైభవ్‌కు అవకాశం దక్కడం కష్టమే: పుజారాకర్మ ఎవరినీ వదిలిపెట్టదనిజగన్ తెలుసుకోవాలి: టీడీపీ ఎమ్మెల్యవిదేశీ శక్తుల మద్దతుతో అరాచకానికి కుట్ర? ఇమ్రాన్ ఖాన్, రాహులచోర్‌బగాన్ తొక్కిసలాటపై సిట్.. సీఎం సువేందుఅధికారివెల్లడిహైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం.. చిన్నారులకు తీవ్ర గాయాలుఏపీలో ముగిసిన స్థానిక సంస్థల నామినేషన్ల ప్రక్రియఇరాన్ నూతన రక్షణ మంత్రిగా మెహ్రదాద్ అఖ్లాఘీ.. పార్లమెంట్ ఆమోవిజయసాయిరెడి టీడీపీపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి..

మిగతా 2 లో

ఎన్హెచ్ఎం ఉద్యోగుల జీతాల్లో కోత.. ప్రభుత్వంపై కవిత ఫైర్

అక్టోబర్-18 తెలంగాణ మంజీరా

జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో 1195ను రద్దు చేయాలని కవిత డిమాండ్‌కొందరి ఉద్యోగులకు రూ.4,000 నుంచి రూ.5,000 వరకు జీతాలు తగ్గాయని ఆరోపణసమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వానికి హెచ్చరికనేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల జీతాలను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 1195పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2 లో

భారతీయులకు ట్రంప్ మరో షాక్

వర్క్‌పర్మిట్‌పొడిగింపురద్దుభారతీయులతో పాటు ప్రపంచ దేశాలకు చెందిన లక్షలాది మందికి అమెరికా మరో షాక్ ఇచ్చింది. దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న సమయంలో ఉద్యోగం కోల్పోకుండా రక్షణ కల్పిస్తున్న 540 రోజుల ఆటోమేటిక్ వర్క్ పర్మిట్ పొడిగింపు రూల్‌ను రద్దు చేస్తున్నట్టు యూఎస్ సిటిజెన్ షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ప్రకటించింది. దీంతో హెచ్-4 వీసా కలిగిన జీవిత భాగస్వాములు, హెచ్-1బీ వీసా కలిగిన భారతీయుల భాగస్వాములు ఇబ్బంది

మిగతా 2 లో

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర కరవు

మంత్రి పొన్నం ప్రభాకర్

అక్టోబర్-18 తెలంగాణ మంజీరా

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర కరవు పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర కరవు పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ర్వతీ వ్యాఖ్యానించారు. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో కరవు విలయతాండవం చేస్తోందని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ మండలం గాంధీనగర్ తోటపల్లి - గాంధీనగర్ గ్రామాల బతుకమ్మ ఘాట్ వద్ద హైమాస్ట్ లైట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు ప్రారంభించారు.

మిగతా 2 లో

నిరుద్యోగులకుగుడ్‌న్యూస్.. ఆ పోస్టులభర్తీకి

మొదటిపేజీ తరువాయి

ఎంపీ స్థానిక ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కును వైసీపీ కోల్పోయిందఏపీలో రాబోయే 3 గంటల్లో పిడుగులతో కూడిన వర్షాలు.. పలు జిల్లాలకశ్మీర్‌లో పురాతన శివలింగం పునరుద్ధరణ.. పోటెత్తుతున్న భక్తులమాజీ డీజీపీ భార్య తనూజ హత్య కేసులో కీలక పురోగతి.. పోలీసుల అదప్రార్థన చేస్తున్న ఫాదర్ అంతలోనే.. వీడియో వైరల్‌న్యూజిలాండ్ సిరీస్.. వైభవ్‌కు అవకాశం దక్కడం కష్టమే: పుజారాకర్మ ఎవరినీ వదిలిపెట్టదని జగన్ తెలుసుకోవాలి: టీడీపీ ఎమ్మెల్యవిదేశీ శక్తుల మద్దతుతో అరాచకానికి కుట్ర? ఇమ్రాన్ ఖాన్, రాహులచోర్‌బగాన్ తొక్కిసలాటపై సిట్.. సీఎం సువేందు అధికారి వెల్లడిహైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం.. చిన్నారులకు తీవ్ర గాయాలుఏపీలో ముగిసిన స్థానిక సంస్థల నామినేషన్ల ప్రక్రియఇరాన్ నూతన రక్షణ మంత్రిగా మెహ్రదాద్ అఖ్లాఘీ.. పార్లమెంట్ ఆమోవిజయసాయిరెడ్డి టీడీపీపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి.. ఎంపీ అలాగే, కాకతీయ, శాతవాహన యూనివర్సిటీల్లో చెరో 49 పోస్టులు, పాలమూరు యూనివర్సిటీలో 45 పోస్టులు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీల్లో చెరో 16 పోస్టులు, తెలంగాణ యూనివర్సిటీలో రెండు పోస్టులను భర్తీ చేయనుంది. ఈ నియామక ప్రకటనల జారీకి తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.ఈ వార్తలు కూడా చదవండి..మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం: డీజీపీ ఆనంద్దసరా పండుగ రద్దీ.. టికెట్‌పై ఆర్టీసీ 40శాతం అదనపు ఛార్జీలుఅహ్మదాబాద్ - హైదరాబాద్ ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

ఎన్హెచ్ఎం ఉద్యోగుల జీతాల్లో కోత.. ప్రభుత్వంపై కవిత ఫైర్

మొదటిపేజీ తరువాయి

ఇది అత్యంత అన్యాయమైన చర్య అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని ఈ నిర్ణయాన్ని సమీక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఎన్హెచ్ఎం ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17,000 మంది ఎన్హెచ్ఎం ఉద్యోగులు పనిచేస్తుండగా, తాజా జీవో కారణంగా కొందరి జీతాల్లో రూ.4,000 నుంచి రూ.5,000 వరకు కోత పడిందని కవిత ఆరోపించారు. ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుతున్న ఈ క్లిష్ట సమయంలో జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొందరికి జీతాలు పెంచి, మరికొందరికి తగ్గించడంలో వివక్ష కనిపిస్తోందని ఆమె విమర్శించారు. కేంద్రం ఎన్హెచ్ఎం జీతాల కోసం నిధులు ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం వాటిని సకాలంలో విడుదల చేయడం లేదని ఆరోపించారు.ఎన్నికల ముందు ఎన్హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు వారికి న్యాయం చేయడం లేదని కవిత విమర్శించారు. కాంగ్రెస్ పాలిత హిమాచల్ ప్రదేశ్‌తో సహా ఏడు రాష్ట్రాలు ఇప్పటికే ఎన్హెచ్ఎం సిబ్బందిని పర్మినెంట్ చేశాయని గుర్తుచేశారు. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 30 శాతం జీతాలు పెంచి, వారిని క్రమబద్ధీకరించాలని అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు.గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ, వ్యాక్సినేషన్ కార్యక్రమాల్లో ఎన్హెచ్ఎం ఉద్యోగుల పాత్ర కీలకమని కవిత నొక్కి చెప్పారు. ఉద్యోగులు నిరసన తెలిపేందుకు అనుమతి నిరాకరించడం, ఆరోగ్య మంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు పెంచడంతో పాటు, ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ఉద్యోగులకు మద్దతుగా తమ సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

భారతీయులకు ట్రంప్ మరో షాక్

మొదటిపేజీ తరువాయి

పడతారు. వర్క్ పర్మిట్ రద్దు అయితే వారు ఉద్యోగం చేయడానికి వీలుండదు.
భారతీయులకు ట్రంప్ మరో షాక్ భారతీయులతో పాటు ప్రపంచ దేశాలకు చెందిన లక్షలాది మందికి అమెరికా మరో షాక్ ఇచ్చింది. దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న సమయంలో ఉద్యోగం కోల్పోకుండా రక్షణ కల్పిస్తున్న 540 రోజుల ఆటోమేటిక్ వర్క్ పర్మిట్ పొడిగింపు రూల్‌ను రద్దు చేస్తున్నట్టు యూఎస్ సిటిజెన్ షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ప్రకటించింది. దీంతో హెచ్-4 వీసా కలిగిన జీవిత భాగస్వాములు, హెచ్-1బీ వీసా కలిగిన భారతీయుల భాగస్వాములు ఇబ్బంది పడతారు.గతేడాది అక్టోబర్ 30 తర్వాత రెన్యువల్ దరఖాస్తులు సమర్పించిన వారికి ఈ కొత్త నిబంధనలు వర్తిస్తాయి. అయితే ఎఫ్-1 స్టెమ్ విద్యార్థులకు మాత్రం 180 రోజుల ఆటోమేటిక్ పొడిగింపు కొనసాగుతుందని యూఎస్ స్పష్టం చేసింది.

చౌదర్‌పల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

-దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నాయిని లహరి నవీన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18, తెలంగాణ మంజీరా:

రంగారెడ్డి జిల్లా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలను రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం చౌదర్‌పల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గమ్మ అమ్మవారిని ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, చైర్‌పర్సన్ నాయిని లహరి నవీన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొని మహిళలు, గ్రామ ఆడపడుచులతో కలిసి పండుగ వేడుకల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా నాయిని లహరి నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, మన సంస్కృతి సంప్రదాయాల గొప్పతనానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ, ఆటపాటలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవనశైలిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకుంటూ, భావితరాలకు మన సంస్కృతీ వైభవాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. బతుకమ్మ పండుగ మహిళల మధ్య ఆత్మీయతను పెంపొందించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఐక్యత, సోదరభావం, సామాజిక సమైక్యతను బలోపేతం చేస్తుందని అన్నారు. ఇలాంటి పండుగలను అందరూ కలిసికట్టుగా జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. దుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా గ్రామ మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో పాల్గొని పండుగ శోభను మరింత పెంచారు. బతుకమ్మ పాటలు, ఆటపాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేశమోని రాజు, గ్రామ ఉపసర్పంచ్,

హైదరాబాద్‌లో బతుకమ్మ వేడుకలు..

మొదటిపేజీ తరువాయి

నగరంలోని పలు జిల్లాలకశ్మీర్‌లో పురాతన శివలింగం పునరుద్ధరణ.. పోటెత్తుతున్న భక్తులమాజీ డీజీపీ భార్య తనూజ హత్య కేసులో కీలక పురోగతి.. పోలీసుల అదప్రార్థన చేస్తున్న ఫాదర్ అంతలోనే.. వీడియో వైరల్‌న్యూజిలాండ్ సిరీస్.. వైభవ్‌కు అవకాశం దక్కడం కష్టమే: పుజారాకర్మ ఎవరినీ వదిలిపెట్టదని జగన్ తెలుసుకోవాలి: టీడీపీ ఎమ్మెల్యవిదేశీ శక్తుల మద్దతుతో అరాచకానికి కుట్ర? ఇమ్రాన్ ఖాన్, రాహులచోర్‌బగాన్ తొక్కిసలాటపై సిట్.. సీఎం సువేందు అధికారి వెల్లడిహైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం.. చిన్నారులకు తీవ్ర గాయాలుఏపీలో ముగిసిన స్థానిక సంస్థల నామినేషన్ల ప్రక్రియఇరాన్ నూతన రక్షణ మంత్రిగా మెహ్రదాద్ అఖ్లాఘీ.. పార్లమెంట్ ఆమోవిజయసాయిరెడ్డి టీడీపీపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి.. ఎంపీ స్థానిక ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కును వైసీపీ కోల్పోయిందఏపీలో రాబోయే 3 గంటల్లో పిడుగులతో కూడిన వర్షాలు.. పలు జిల్లాలకశ్మీర్‌లో పురాతన శివలింగం పునరుద్ధరణ.. పోటెత్తుతున్న భక్తులమాజీ డీజీపీ భార్య తనూజ హత్య కేసులో కీలక పురోగతి.. పోలీసుల అదప్రార్థన చేస్తున్న ఫాదర్ అంతలోనే.. వీడియో వైరల్‌న్యూజిలాండ్ సిరీస్.. వైభవ్‌కు అవకాశం దక్కడం కష్టమే: పుజారాకర్మ ఎవరినీ వదిలిపెట్టదని జగన్ తెలుసుకోవాలి: టీడీపీ ఎమ్మెల్యవిదేశీ శక్తుల మద్దతుతో అరాచకానికి కుట్ర? ఇమ్రాన్ ఖాన్, రాహులచోర్‌బగాన్ తొక్కిసలాటపై సిట్.. సీఎం సువేందు అధికారి వెల్లడిహైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం.. చిన్నారులకు తీవ్ర గాయాలుఏపీలో ముగిసిన స్థానిక సంస్థల నామినేషన్ల ప్రక్రియఇరాన్ నూతన రక్షణ మంత్రిగా మెహ్రదాద్ అఖ్లాఘీ.. పార్లమెంట్ ఆమోవిజయసాయిరెడ్డి టీడీపీపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి.. ఎంపీ దీంతో అమరజ్యోతి ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, మహిళల ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ బతుకమ్మ వేడుకలకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు భారీ ఎత్తున తరలి వచ్చారు.తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకమైన సాంస్కృతిక ప్రాధాన్యం ఉన్న సంగతి తెలిసిందే. ప్రకృతిని ఆరాధిస్తూ, వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, మహిళలు సమూహాలుగా ఏర్పడి పాటలు పాడుతూ ఈ పండుగను జరుపుకుంటారు. ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుంది. మహిళల మధ్య ఐక్యత, ఆత్మీయతను పెంపొందించడంలోనూ ఈ పండుగ కీలక పాత్ర పోషిస్తుంది.

జర్మనీలో ఉద్యోగాల పేరుతో మోసం.. రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్

మొదటిపేజీ తరువాయి

జర్మన్ భాషలో బీ1 పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆ తర్వాత బీ2 పరీక్షలోనూ ఉత్తీర్ణులు కావాలని చెప్పారని హరీశ్‌రావు పేర్కొన్నారు. మరోవైపు, తొమ్మిది మంది అభ్యర్థులు జర్మనీకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని టామ్‌కామ్ ప్రచారంలో ప్రకటించినప్పటికీ, వారిలో ఒక్కరు కూడా జర్మనీకి వెళ్లలేదని అన్నారు.అభ్యర్థులతో కుదుర్చుకున్న ఒప్పందంలో ఏదైనా వివాదం తలెత్తితే, 1,000 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న లక్నో కోర్టులోనే న్యాయపోరాటం చేయాలనే నిబంధన పెట్టారని హరీశ్‌రావు విమర్శించారు. టామ్‌కామ్ ద్వారా వాస్తవంగా ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారనే వివరాల కోసం సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు చేసినప్పటికీ, చట్టబద్ధ గడువు దాటినా సమాధానాలు రాలేదని ఆరోపించారు.ఈ ఏడాది జూన్‌లో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి టామ్‌కామ్ కొత్త బ్యాచ్‌ను ప్రారంభించి ఉద్యోగాలపై హామీలు ఇచ్చారని హరీశ్‌రావు పేర్కొన్నారు. అయితే, గత రెండేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న 70 కుటుంబాల సమస్య మాత్రం పరిష్కారం కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడున్నాయని, ఉద్యోగ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నించారు.టామ్‌కామ్, ఫెయిర్‌స్టేట్ ఇండియా సంస్థలు వసూలు చేసిన ప్రతి రూపాయిని బాధితులకు తిరిగి చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రెండేళ్ల సమయం వృథా కావడం, అప్పులపై వడ్డీ భారం, మానసిక వేదనకు పరిహారం ఇవ్వాలని కోరారు. బాధితులందరికీ ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే సీఐడీ లేదా న్యాయ విచారణ చేపట్టాలని అన్నారు. వసూలు చేసిన ఫీజులు, వాస్తవంగా కల్పించిన విదేశీ ఉద్యోగాల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. బాధిత కుటుంబాలకు ప్రతి రూపాయి తిరిగి అందే వరకు, బాధ్యులను జవాబుదారీగా నిలబెట్టే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హరీశ్‌రావు ప్రకటించారు.

శ్రీ దుర్గా హైట్స్ అపార్ట్మెంట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

తెలంగాణ మంజీరామేడిపల్లి అక్టోబర్ 18

శ్రీ దుర్గా హైట్స్ అపార్ట్మెంట్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. అపార్ట్మెంట్ మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సాంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఎంతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను, ఆనందాన్ని పెంచుతుందని తెలిపారు.

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర కరవు

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద సద్దుల బతుకమ్మ వేడుకల్లో మంత్రి పాల్గొని సందడి చేశారు.హుస్నాబాద్ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాష్ట్రంలో సమృద్ధి వర్షాలతో, పాడిపంటలతో.. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గౌరీదేవతను పూజించాలని కోరారు. తెలంగాణలో కొంత వర్షాలు పడినప్పటికీ, తీవ్ర కరవు పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఆ దేవుడు సమృద్ధిగా వర్షాలు కురిపిస్తే రైతులంతా పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో ఉంటారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

సీఎం రేవంత్‌కు బండ్ల గణేశ్ విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి

పౌల్ట్రీ పరిశ్రమ ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై తక్షణమే స్పందించి, రైతులను ఆదుకోవాలని ప్రముఖ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఈరోజు ఆయన ముఖ్యమంత్రిని ఉద్దేశించి ఒక ప్రకటన చేశారు.పౌల్ట్రీ పరిశ్రమకు కీలకమైన మొక్కజొన్న, సోయాబీన్, డీఓసీ వంటి ముడిసరుకులను కొందరు స్టాకిస్టులు అక్రమంగా గోదాముల్లో నిల్వ చేస్తున్నారని బండ్ల గణేశ్ ఆరోపించారు. దీనివల్ల మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టించి, ధరలను అమాంతం పెంచుతున్నారని ఆయన పేర్కొన్నారు. "ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ అక్రమ నిల్వలపై చర్యలు తీసుకోవాలి. పౌల్ట్రీ రంగానికి, రైతులకు న్యాయం జరిగేలా చూడాలి" అని ఆయన కోరారు.ఇప్పటికే అనేక ఆర్థిక, సాంకేతిక సమస్యలతో సతమతమవుతున్న పౌల్ట్రీ రైతులకు ఈ ధరల పెరుగుదల అదనపు భారంగా మారిందని బండ్ల గణేశ్ తెలిపారు. సంబంధిత అధికారులతో ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసి, రైతులకు సరసమైన ధరలకు, సకాలంలో ముడిసరుకులు అందేలా చూడాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణ పౌల్ట్రీ రైతుల తరఫున తాను ఈ విజ్ఞప్తి చేస్తున్నానని, ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన అన్నారు.

ఉద్రిక్తంగా ఫ్రాన్స్ నిరసనలు.. 143 ఏళ్ల నాటి చారిత్రక భవనానికి నిప్పు..!

మొదటిపేజీ తరువాయి

భవనానికి నిప్పుపెట్టారు. ఈ ఘటనలో భవనం చాలావరకు ధ్వంసమైంది. ఈ భవనాన్ని 1873 నుంచి నిర్మించారు. నిర్మాణం పూర్తవడంతో 1883లో అధికారికంగా ప్రారంభించారు.లిమోజెస్ టౌన్‌హాల్ భవనం ఫ్రాన్స్‌లో చారిత్రక కట్టడంగా గుర్తింపు పొందింది. ఇవాళ ముసుగులు ధరించిన కొందరు ఆందోళనకారులు ఆ భవనానికి నిప్పుపెట్టి ఘాతుకానికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు. మంటల కారణంగా భవనం పైకప్పు పూర్తిగా కూలిపోయిందని, బయటి భాగంలో మూడింట రెండొంతులు ధ్వంసమైందని వెల్లడించారు. ఇది దేశ వారసత్వ సంపదకు జరిగిన ఘోర విపత్తు అని స్థానిక ప్రిఫెక్ట్ మారిస్ బరేట్ ఆవేదన వ్యక్తంచేశారు. దుండగులు ఉద్దేశపూర్వకంగానే ఈ దాడికి పాల్పడ్డారని బరేట్ పేర్కొన్నారు.కాగా దేశంలో పెరుగుతున్న జీవన వ్యయం, పాఠశాలల్లో పరిస్థితులకు వ్యతిరేకంగా లక్షలాది మంది మొదట శాంతియుతంగా ప్రదర్శనలు చేపట్టారు. అయితే పారిస్‌తోపాటు మార్సెల్, లియోన్, లిల్లే వంటి నగరాల్లో ఈ నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు లూటీలకు, దహనకాండలకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో దేశవ్యాప్తంగా సుమారు 1200 మందిని అదుపులోకి తీసుకున్నామని, 150 మందికిపైగా పోలీసులు గాయపడ్డారని ఫ్రెంచ్ అధికారులు తెలిపారు. ఈ హింసను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తీవ్రంగా ఖండించారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీకి పెనపహాడ్ నేతల ఎంపిక

పెన్ పహాడ్, అక్టోబర్ 18 ప్రజా సాక్షి:

నల్గొండ జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగిన ప్రగతిశీల ఉపాధ్యాయ సంఘం (పి ఆర్ టి యు టీ ఎస్) 6వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో సూర్యాపేట జిల్లా, పెన్ పహాడ్ మండలానికి అరుదైన గౌరవం దక్కింది. ఈ ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి కౌన్సిల్ మహాసభలలో పెన్ పహాడ్ మండలానికి చెందిన ప్రముఖ ఉపాధ్యాయ నేతలను పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా, అలాగే మరో కీలక నాయకుడిని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యాయుల హక్కుల సాధనలో చురుగ్గా పాలుపంచుకునే పెన్ పహాడ్ నేతలకు రాష్ట్ర స్థాయిలో సముచిత స్థానం దక్కడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా మండల పీఆర్‌టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్ల శ్రీనివాసులు, సంధ్యాల వినోద్‌లు ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు....

కరీంనగర్ నగరపాలక సంస్థలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

బతుకమ్మ, పాటలు, నృత్యాలతో మార్మోగిన నగరపాలక సంస్థ ప్రాంగణం.

కరీంనగర్ ప్రజా సాక్షి

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శుక్రవారం నగరపాలక సంస్థ మహిళ ఉద్యోగులు రంగు రంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, బతుకమ్మ పాటలు, మహిళా కార్పొరేటర్లు, అధికారులు ఉద్యోగుల కోలాటాల నృత్యాలతో నగరపాలక సంస్థ ప్రాంగణం పండగ శోభను సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా సాగినా బతుకమ్మ సంబరాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆయన సతీమణి శ్వేత దేశాయ్, ట్రైనీ ఐఏఎస్ హరిప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నగరపాలక సంస్థ కార్పోరేటర్లు, మహిళా కార్పొరేటర్లు, మహిళ ఉద్యోగ సిబ్బంది, అధికారులతో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆయన సతీమణి శ్వేత దేశాయ్, ట్రైనీ ఐఏఎస్ హరిప్రసాద్ బతుకమ్మల చుట్టు చేరి సాంప్రదాయ బద్దంగా బతుకమ్మ పాటలకు ఆడుతూ... నృత్యాలు చేస్తూ.. సందడి చేశారు. పాలకవర్గ సభ్యులు... ఉద్యోగులు ఒకే వేదిక పై కలిసి బతుకమ్మ సంబరాల వేడుకలు చేయడం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. మహిళ ఉద్యోగులు తీరొక్క పూలతో ఎంతో కళాత్మకంగా పేర్చిన నగరపాలక సంస్థ బతుకమ్మ అందరిని ఆకట్టుకుంది. సంధర్బంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... పర్యావరణం తో ముడిపడి ఉన్న తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయమైన బతుకమ్మ పండగ అన్నారు. రంగు రంగుల పూలను పేర్చి... పూలను ఆరాదించే గొప్ప పండగ బతుకమ్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని కాపాడుతూ... బావి తరాలకు వాటి గొప్పతనాన్ని తెలియజేయడంలో ఇటువంటి బతుకమ్మ సంబరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నగరపాలక సంస్థ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ సంబరాలు మహిళ కార్పోరేటర్లు, అధికారులు, ఉద్యోగ సిబ్బందిలో పరస్పర ఆత్మీయత ఐక్యతను ఆనందోత్సవాలను నింపాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలను విజయవంతం చేశారు.

పూల జాతరతో సంగారెడ్డి పులకింత..!

పూల జాతరతో సంగారెడ్డి పులకింత..!
అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ
మహబూబ్ సాగర్ కట్టపై పూల పండుగకు పోటెత్తిన మహిళలు
జగ్గారెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు
జానపద గీతాలు, బతుకమ్మ ఆట, పాట
మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబరాలు సంగారెడ్డి పట్టణంలో అంబరాన్నంటాయి. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడపడుచుల పండుగకు మహబూబ్ సాగర్ చెరువు కట్ట వేదికగా నిలిచింది. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన వేడుకలకు మహిళలు వేలాదిగా తరలివచ్చారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, జానపద గీతాలు, సంప్రదాయ నృత్యాలతో మహబూబ్ సాగర్ చెరువు కట్ట పండుగ శోభను సంతరించుకుంది. వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మలను తీసుకొచ్చారు. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు లయబద్ధంగా ఆడిపాడుతూ పూల పండుగలో సందడి చేశారు. జానపద గాయకుల పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత కళను తీసుకొచ్చాయి.

ప్రకృతిని ఆరాధించే అపురూప పండుగ బతుకమ్మ....!

ఈ సందర్భంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రకృతిని ప్రేమిస్తూ పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనానికి ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. బతుకమ్మ వేడుకలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. పూల పరిమళాలు, జానపద గీతాలు, మహిళల ఆటపాటలతో మహబూబ్ సాగర్ చెరువు కట్ట పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్, పట్టణ ప్రముఖులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంగరంగవైభవంగా బతుకమ్మ సంబరాలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని మూడో వార్డు మాజీ కౌన్సిలర్ విష్ణు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు భవాని మాత ఆలయ వద్ద ఆదివారం పురస్కరించుకొని మాజీ కౌన్సిలర్ విష్ణు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను కొనియాడారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ ఆడ పడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, మహిళలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు తరతరాలకు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

గంగమ్మ ఒడికి బతుకమ్మ

శిత్తు శిత్తుల బొమ్మా... శివుని ముద్దులగొమ్మా..!
ఒక్కేసి పూవేసి చందమామ ఒంటిజాములాయే చందమామ..!
జిల్లా కేంద్రం సంగారెడ్డిలో అంగరంగవైభవంగా బతుకమ్మ సంబరాలు

సంగారెడ్డి తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కల్వకుంటలోని కౌన్సిలర్ వంశీ యాదవ్ బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పురస్కరించుకొని కౌన్సిలర్ వంశీ యాదవ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను కొనియాడారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ ఆడ పడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, మహిళలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు తరతరాలకు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

తనుజ అపార్ట్‌మెంట్స్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సాంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలు.. ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్:

సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి తనుజ అపార్ట్‌మెంట్స్‌లో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో సంబరాలు చేసుకున్నారు.ఈ వేడుకల్లో తనుజ అపార్ట్‌మెంట్స్‌కు చెందిన కుటుంబ సభ్యులు మహేశ్వరి, ప్రభావతి, సుజాత, సరిత, ప్రీతి, లత,సునీత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను, ఆప్యాయతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు.పండుగ వాతావరణంలో అపార్ట్‌మెంట్ ప్రాంగణం సందడిగా మారింది

మాజీ ఎంపిటిసి మంచే లావణ్య రాజేశంను సన్మానించిన మహాలక్ష్మి యూత్ సభ్యులు

తెలంగాణ మంజీరారుద్రంగి

దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా రుద్రంగి మండలకేంద్రంలోని మహాలక్ష్మి యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గాదేవి మండపం వద్ద మాజీ ఎంపిటిసి మంచే లావణ్య రాజేశం దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నరు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాటాడుతూ,మాజీ ఎంపిటిసి మంచే లావణ్య రాజేశం. అమ్మవారికి లడ్డు ప్రసాద దతగా ముందుకు వచ్చారని అన్నారు.ప్రతి సంవత్సరం జరిగే నవరాత్రులకు మంచే రాజేశం అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నారని శాలువాతో సత్కారించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసినట్టు తెలిపారు.......

అసైన్డ్ భూమిలో నుండి ప్రైవేట్ వెంచర్‌కు రహదారి!

-మూడేళ్లుగా కొనసాగుతున్న విల్లాల నిర్మాణం.. అధికారుల మౌనం

-కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం.. -ప్రభుత్వ భూములు, మట్టి తరలింపుపై సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్

కొండాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని కోనాపూర్ శివారులో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. మామాదాపూర్ శివారులో ఏర్పాటు చేసిన వెంచర్స్ విల్లాల నిర్మాణానికి, కోనాపూర్ శివారులోని సర్వే నంబర్ 180లో ఉన్న అసైన్డ్ భూమి నుంచి సుమారు 40 ఫీట్ల వెడల్పుతో రహదారి ఏర్పాటు చేశారు. సుమారు మూడేళ్ల క్రితం ఈ మార్గంలో సీసీ రోడ్డు వెంచర్ నిర్వాహకులు ఏర్పాటు చేశారు రాకపోకల కోసం ఉపయోగిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వెంచర్ అవసరాలకు వినియోగించడంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

తీర్మానాలు ఇచ్చారనే వాదనలు.. అనుమతులపై సందేహాలు!

వెంచర్ నిర్వాహకులు అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఎంపీటీసీ తీర్మానాలు ఇచ్చారని, అసైన్డ్ రైతులు కూడా అంగీకరించారని చెబుతున్నట్లు సమాచారం. తహసీల్దార్ నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) తీసుకున్నట్లు కూడా నిర్వాహకులు పేర్కొంటున్నట్లు తెలిసింది. , గ్రామ పంచాయతీ తీర్మానం అంగీకారం ఉన్నంత మాత్రాన ప్రభుత్వ అసైన్డ్ భూమిని ప్రైవేట్ సంస్థ అవసరాలకు వినియోగించేందుకు చట్టబద్ధమైన అనుమతి లభించినట్లేనా? సంబంధిత శాఖల నుంచి ఏయే అనుమతులు పొందారు? వాటి ఆధారాలు ఏమిటి? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.వెంచర్ మామాదాపూర్ శివారులోని ప్రైవేట్ భూముల్లో ఉండగా, దానికి రహదారి కోసం మరో గ్రామ శివారులోని ప్రభుత్వ అసైన్డ్ భూమిని ఎలా వినియోగించారు? రహదారి సౌకర్యం, భూమి వినియోగానికి సంబంధించిన అంశాలను పరిశీలించకుండా సంబంధిత అధికారులు అనుమతులు ఇచ్చారా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ పంచాయతీ, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక శాఖల రికార్డులను పరిశీలిస్తేనే అసలు విషయం వెల్లడయ్యే అవకాశం ఉంది.

ఫిర్యాదులు చేసినా స్పందన ఏది?

ఈ వ్యవహారంపై గత కొంతకాలంగా పత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ, జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు మూడేళ్లుగా రహదారి వినియోగం, విల్లాల నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

మట్టి తరలింపు

వెంచర్ రహదారులు, ఇతర నిర్మాణ పనుల కోసం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూముల నుంచి పెద్దఎత్తున మట్టి తరలించారు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? మట్టి తరలింపునకు అనుమతులు ఉన్నాయా? ప్రభుత్వ భూముల నుంచి మట్టిని తరలించడం వల్ల జరిగిన నష్టమెంత? అనే అంశాలపై రెవెన్యూ, గనులు, ఇతర సంబంధిత శాఖలు సంయుక్తంగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా?

ఈ వ్యవహారం వెనుక కొండాపూర్ మండలానికి చెందిన ఓ బీఆర్ఎస్ ముఖ్యనేత ఉన్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక నిర్ధారణ లేదు. సంబంధిత వ్యక్తుల పాత్రపై కూడా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

అనుమతులు.. గడువు.. అధికారుల బాధ్యతలపై స్పష్టత ఏది?

వెంచర్‌కు డీటీసీపీ లేదా ఇతర శాఖల నుంచి ఎలాంటి అనుమతులు మంజూరయ్యాయి? గ్రామ పంచాయతీ తీర్మానం ఏ నిబంధనల ప్రకారం ఇచ్చారు? తహసీల్దార్ ఎన్‌ఓసీ జారీ చేశారా? అసైన్డ్ భూమి వినియోగానికి సంబంధించి సమర్థ అధికారి అనుమతి ఉందా? వెంచర్ అనుమతుల గడువు ఎంత? గడువు ముగిసినట్లయితే పునరుద్ధరణ జరిగిందా? అనే అంశాలను సంబంధిత శాఖలు రికార్డుల ఆధారంగా వెల్లడించాల్సి ఉంది. ప్రభుత్వ అసైన్డ్ భూములు ప్రజా ప్రయోజనాలకు, అర్హులైన లబ్ధిదారుల హక్కులకు సంబంధించినవని, వాటిని ప్రైవేట్ అవసరాలకు వినియోగించినట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశించి, రహదారి నిర్మాణం, భూమి వినియోగం, మట్టి తరలింపు, వెంచర్ అనుమతులపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

బతుకమ్మ పండుగ సంబరాల్లో మహిళలు

పూవ్వులను పూజించే సాంప్రదాయ సాంస్కృతి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్:

చిత్తు చిత్తు లబొమ్మా శివుని ముద్దులగొమ్మా అంటూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని 9వ వార్డులో కౌన్సిలర్ కర్నం శ్రీలత శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ వేడుకలతో 9వ వార్డులో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు.

రైతు ఆశలపై ఈదురుగాలుల పిడుగు!

40 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నెట్‌హౌస్ కుప్పకూలి నేలమట్టం-10 నుంచి 15 లక్షల నష్టం

నెక్కొండ 18 అక్టోబర్ తెలంగాణ మంజీరా

రుణం చేయకుండా.. సొంత కష్టార్జితంతో సాగులో కొత్త పంథాకు శ్రీకారం చుట్టాలనుకున్న రైతు ఆశలపై ప్రకృతి పగబట్టింది. శనివారం సాయంత్రం వీచిన బలమైన ఈదురుగాలులకు వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామానికి చెందిన రైతు వేములపల్లి శ్రీనివాస్ సుమారు రూ.40 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నెట్‌హౌస్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో నిర్మాణం తీవ్రంగా దెబ్బతినడంతో భారీ నష్టం వాటిల్లింది.కళ్లముందే కూలిన ఆశల సౌధం:వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అనుసరించి మెరుగైన దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో శ్రీనివాస్ నెట్‌హౌస్ నిర్మాణాన్ని చేపట్టారు. ఎలాంటి రుణాలు తీసుకోకుండా సొంత డబ్బుతో నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. అయితే శనివారం సాయంత్రం ఒక్కసారిగా వీచిన బలమైన ఈదురుగాలులు ఆయన ఆశలపై నీళ్లు చల్లాయి. నిర్మాణం కుప్పకూలడంతో పెట్టిన పెట్టుబడిలో గణనీయమైన భాగం నష్టపోయే పరిస్థితి ఏర్పడింది.10 నుంచి 15 లక్షల వరకు నష్టం:నెట్‌హౌస్ కూలిపోవడంతో సుమారు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బును వ్యవసాయ అభివృద్ధి కోసం పెట్టుబడిగా పెట్టగా, ప్రకృతి వైపరీత్యం కారణంగా తీవ్ర నష్టం ఎదురైందని కన్నీరుమున్నీరయ్యారు.ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు:వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలనే ఆశతో ముందడుగు వేసిన తనకు ఈ ఘటన తీవ్ర నిరాశను మిగిల్చిందని రైతు వాపోయారు. ప్రకృతి వైపరీత్యంతో నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని, జరిగిన నష్టాన్ని పరిశీలించి తగిన పరిహారం అందించాలని వేములపల్లి శ్రీనివాస్ కోరుతున్నారు.

సూరారం గ్రామంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సద్దుల బతుకమ్మపూల సోయగాలు, ఆటపాటల సందడి

ఆడపడుచుల ఆత్మీయత మధ్య ఘనంగా బతుకమ్మ సంబరాలు

చిన్న శంకరంపేట 18 అక్టోబర్ తెలంగాణ మంజీరా

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా, ఆడపడుచుల ఆత్మీయతకు ప్రతిరూపంగా, ప్రకృతి ఆరాధనకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ నెక్కొండ మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరిగింది. మండలంలోని పలు సూరారం బాగిర్తి పల్లి , దరిపల్లి, చిన్న శంకరం పేట గ్రామాల్లో పూల సోయగాలు, సంప్రదాయ పాటలు, ఆటపాటల సందడితో బతుకమ్మ వేడుకలు పండుగ శోభను సంతరించుకున్నాయి. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని చాటి చెప్పారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తంగేడు, గునుగు, బంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, గౌరమ్మను భక్తి శ్రద్ధలతో పూజించారు. నూతన వస్త్రాలు ధరించిన ఆడపడుచులు బతుకమ్మల చుట్టూ వలయంగా చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపిస్తూ, లయబద్ధమైన చప్పట్లతో ఆటలాడుతూ సందడి చేశారు. పల్లెల్లో ఎక్కడ చూసినా పూల పరిమళాలు, మహిళల కోలాహలం, బతుకమ్మ పాటలతో పండుగ వాతావరణం నెలకొంది.ఆడపడుచుల ఐక్యతకు.. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక!:బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాకుండా మహిళల ఐక్యతకు, కుటుంబ అనుబంధాలకు, సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. తరతరాలుగా వస్తున్న ఈ అపురూప సంప్రదాయం తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని, ఆచార వ్యవహారాలను, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తోంది. పల్లె సంస్కృతికి పట్టం కడుతూ, మన మూలాలను గుర్తుచేస్తూ బతుకమ్మ పండుగ ప్రతి ఒక్కరిలో

ఆనందోత్సాహాలను నింపుతోంది.ప్రకృతి పరిరక్షణకు చాటిచెప్పే పూల పండుగ!:ప్రకృతిలో సహజంగా లభించే పూలతో బతుకమ్మలను పేర్చి పూజించడం ప్రకృతితో మనిషికి ఉన్న విడదీయలేని అనుబంధాన్ని చాటి చెబుతోంది. పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, ప్రకృతిని గౌరవించాలనే సందేశాన్ని ఈ పండుగ అందిస్తోంది. తొమ్మిది రోజుల పాటు సాగిన బతుకమ్మ ఉత్సవాల్లో చివరి రోజైన సద్దుల బతుకమ్మకు ప్రత్యేక ప్రాధాన్యత ఉండటంతో మహిళలు సంప్రదాయబద్ధంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు.భావితరాలకు అందించాల్సిన అపురూప వారసత్వం!:తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఆధునిక కాలంలోనూ మన సంప్రదాయాలను కాపాడుకుంటూ, ఐక్యతను చాటుతూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనంద నియకమని సూరారం గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు పేర్కొన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకలు తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నింపాలని మహిళలు ఆకాంక్షించారు. పూలతో పేర్చిన బతుకమ్మల అందాలు.. ఆడపడుచుల ఆటపాటల సందడి.. సంప్రదాయాల పరిమళం.. ఆత్మీయతల కలబోతతో చిన్న శంకరంపేట మండలంలో సూరారం గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు పండుగ వైభవాన్ని చాటిచెప్పాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు , యువ నాయకులు,పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆడబిడ్డలందరికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు - ఎంపీ వద్దిరాజు

ఎంపీ వద్దిరాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో తెలంగాణ మంజీరా అక్టోబర్ 18.

సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ఆడబిడ్డలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన ఈ పండుగ సందర్భంగా ఆడబిడ్డలు ప్రకృతిని,పువ్వులను, గౌరమ్మను ఆరాధిస్తారని, బంధుమిత్రులతో కలిసి ఇష్టంగా, ఉత్సాహంగా, సంతోషంగా జరుపుకుంటారన్నారు.ఈ పండుగ చివరి రోజు తొమ్మిదవ రోజున ఆడబిడ్డలు తంగేడు,గునుగు,గుమ్మడి, బంతి,చామంతి తదితర తీరొక్క పూలతో ఆడబిడ్డలు బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చి పిల్లాపాపలతో కలిసి ఆడిపాడుతారన్నారు.అనాదిగా ఎంతో విశిష్టత కలిగిన ఈ పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు అద్దం పడుతుందని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు.మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం సందర్భంగా బతుకమ్మ పండుగ ప్రజలను మరింత ఐకమత్యంతో ముందుకు నడిపించిందని ఆయన చెప్పారు.కేసీఆర్ పాలనలో ఈ పండుగను అధికారికంగా జరిపించారని,మరింత ప్రాచుర్యం తీసుకువచ్చారని. ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించడంతో ప్రఖ్యాత ఆక్స్ ఫర్డ్"డిక్షనరీలో బతుకమ్మ"పదం చేర్చబడిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.ఈ విశిష్టమైన పండుగ సందర్భంగా

మహాలక్ష్మి యూత్ దుర్గాదేవినీ దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

తెలంగాణ మంజీరారుద్రంగి

దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా రుద్రంగి మండలకేంద్రంలోని మహాలక్ష్మి యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గాదేవి మండపం వద్ద అన్నదన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్,పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అన్నదన కార్యక్రమన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మహాలక్ష్మి యూత్ సభ్యులు మాట్లాడుతూ,ఈ రోజు నిర్వహించే అన్నదాన కార్యక్రమనికి అన్నదాతగా వచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు శాలువా కప్పి దుర్గదేవి చిత్రపటాన్ని అందజేసి ప్రతేక ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.19 వ వార్షికోత్సవం సందర్భంగా మహాలక్ష్మి యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి మండపం వద్ద అన్నదనం నిర్వహించడం సంతోషకరమని అన్నారు.మన సంస్కృతి సంప్రదాయాలను సనాతన ధర్మన్ని ప్రతిబింభించే విదంగా ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులు దుర్గాదేవి నవరాత్రులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ప్రజలపై ఆ దుర్గాదేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.ఈ.కార్యక్రమంలో,మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి,సర్పంచ్ గండి నారాయణ,మండల అధ్యక్షుడు ఎర్రం గంగానర్సయ్య,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్లు తర్రే మనోహర్, ససుగుల గంగాధర్, ధర్నా మల్లేశం,మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య,మాజీ ఎంపిటిసి గడ్డం శ్రీనివాస్,మాజీ ఆలయ చైర్మన్ కొమిరె శంకర్,వార్డు మెంబర్లు పుదారి మహిపాల్,గుగ్గిళ్ల వెంకటేష్,ద్యావల రవి, పుట్కపు మహిపాల్,ఎర్రం అరవింద్,గంధం మనోజ్, నాయకులు, పల్లి గంగాధర్, తర్రే లింగం,పాల్గొన్నారు.